# ఉడుకు మనసు

చింతా రాంబాబు

ఆఫీసులో ఫైల్స్‌మీద మాధవ్ సంతకాలు చేస్తున్నాడే కాని మనసు మాత్రం స్తిమితంగా లేదు.

ఇంటి దగ్గర ఉన్న భార్య చుట్టే తిరుగుతున్నాయి ఆలోచనలు. ఎంత కంట్రోల్ చేసుకొన్నా మళ్ళీ కాసేపట్లో ఆలోచన లన్నీ భార్య మీదికే పోతున్నాయి.

ఓ పది, పదిహేను రోజుల నుంచి జయంతి ఎందుకో తనతో చాలా ముభావంగా ఉంటూంది.

పలకరిస్తే పలుకుతుంది. ఏదన్నా పని చెప్తే చేస్తూంది. అంతే ! నవ్విస్తే మాత్రం నవ్వడంలేదు. ఎప్పుడూ మూతి బిగించుకొనే ఉంటుంది. కారణం అతుబట్టడంలేదు. అడిగితే 'ఏం లే'దంటుంది.

ఆమె అలా ఉండటం తనకు మాత్రం భరించరానిదిగా ఉంది. పొద్దున ఆఫీసుకి వచ్చేటప్పుడు వీథి గుమ్మం వరకూ, వచ్చి సాగనంపే మనిషి. వంటింటి గుమ్మం దాటి రావడంలేదు.

తను రాత్రి ఇంటికి చేరాక, పది నిముషాల్లో చేసే భోజనాన్ని సరదాగా ఎన్నో కబుర్లు చెప్పుకొంటూ అరగంట చేసేవాళ్ళు. అలాంటిది ఇప్పుడు త నొక్కడే తింటున్నాడు.

అలాగే రాత్రి పడక విషయంలోనూ. ఈ పది, పదిహేను రోజుల నుంచి కనీసం ఆమెని తాకనైనా తాకలేదు.

నిజం చెప్పాలంటే ఈ పదిహేను రోజుల నుంచి తను మరెంతో సంతోషంగా, ఉత్సాహంగా ఉంటున్నాడు. కారణం, ఈమధ్యనే ఆఫీసులో తన హోదా, జీతం రెండూ పెరిగాయి.

భార్య అయినందుకు జయంతి కూడా అలాగే ఉండాల్సిందిపోయి ఇలా స్తబ్దంగా తయారైంది.

జీతంతో పాటు ఆఫీసులో బరువు బాధ్యతలు పెరిగాయని తానేమో ఇంటికి ఆలస్యంగా వెళ్ళటం లేదు. హోదా పెరిగిందని ఆమె పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించటంలేదు. మరి ఆమెలో ఈ మార్పుకి కారణం ఏమిటి?

ఈ జవాబులేని ప్రశ్న ఇప్పటికి మాధవ్ ఎన్నిసార్లు వేసుకొన్నాడో లెక్కలేదు.

తమ పెళ్ళయిన ఈ ఎనిమిదేళ్ళలో కష్టంలోనూ, సుఖంలోనూ పాలువంచుకొన్న వ్యక్తి ఇలా అంటీ అంటనట్లు ఉండటం తనకు చెప్పలేనంత దిగులుగా, బాధగా కూడా ఉంది. మనసు పెట్టి ఏ పనీ పూర్తి చెయ్యలేకపోతున్నాడు.

పోనీ, తనకు తెలియని రహస్యాలు ఆమెకు ఏమైనా ఉన్నాయా అంటే, లేదనే చెప్పాలి.

తమ పెళ్ళయిన మొదటి రాత్రే "అసలు మా బావకీ, నాకూ పెళ్ళి జరగాల్సి ఉందండీ. ఏవో పెద్దవాళ్ళ మాట పట్టింపులతో చెడిపోయింది. మా బావే ఏ కాస్త ధైర్యం చేసినా మీతో నా పెళ్ళి జరిగి ఉండేది కాదు" అంటూ నిజాన్ని నిర్భయంగా చెప్పిన వ్యక్తి ఆమె.

అలాగే కొత్తగా హైదరాబాదులో కాపురం పెట్టినప్పుడు "మన ఎదురింటి గదిలో అద్దెకుంటున్న కుర్రాడు చాకులా చాలా బాగుంటాడు కదండీ? నాకైతే ఎన్నిసార్లు చూసినా చూడా లనిపిస్తుంది. ఎలాగో నా పెళ్ళయిపోయింది కాబట్టి, మా చెల్లికన్నా ప్రయత్నిద్దామేమిటి?" అంటూ మనసులో మెదిలిన భావాలని బయటకి చెప్పగలిగే ధైర్యం ఉంది.

పోనీ చుట్టుపక్కల వాళ్ళతో ఏమన్నా సమస్యలు ఉన్నాయని అనుకోవటానికి, వాటికి ఆమె అంతగా భయపడి, బాధపడే మనిషి కాదు.

ఓ సందర్భంలో "మన పక్కింటి పద్మ మొగుడు నేను బావిలో నీళ్ళు తోడుతున్నా స్నానానికి బాత్‌రూంలోకి వెళ్తున్నా నాకేసి అదోలా చూస్తున్నాడు. దీనికి మీరు ఏమైనా నివారణోపాయం ఆలోచిస్తారా, నన్నే నాలుగూ దులిపెయ్యమంటారా?" అంటూ తాడోపేడో తేల్చుకోగల సత్తా ఉన్న మనిషి.

ఇక రెండో సమస్య, ఆర్థిక సమస్య. ఇది తమ ఇద్దరి సమస్య. ప్రత్యేకించి ఆమెది కాదు. చాలా సంసారాల్లో లాగానే తమ సంసారంలో కూడా చాలీచాలని జీతంతో కొన్ని సరదాలు, అవసరాలు చంపుకొని, సర్దుకొని బతికారనే చెప్పాలి. అందుకు సంతోషంగా సహకరించేదే కాని ఆమె నుంచి ఎటువంటి అభ్యంతరాలు లేవు.

ఓ ఇరవై రోజుల క్రితం చలి బాగా ఉందని పిల్లలతో పాటు ఆమెకు స్వెట్టర్ కొని తెస్తే, "నా కెందుకండీ? అనవసరంగా ఖర్చు పెట్టారు. ఈ డబ్బు ఇంకేదన్నా అవసరానికి ఉపయోగపడేది. అంతగా చలి అనిపిస్తే మీ పాత ఫుల్‌హేండ్స్ షర్ట్ ఒకటి వేసుకోనేదాన్నిగా" అంది.





మరి ఇలాంటి ఆమెకు తనకు తెలియని రహస్యాలు, సమస్యలు ఏవో ఉంటాయని ఎలా అనుకొంటాడు.

ఏది ఏమైనా ఈ రాత్రికి ఇంటి కెళ్ళాక సంగతి తేల్చేయ్యాల్సిందే - గట్టిగా అనుకొన్నాడు మాధవ్, ఫైలు తీసి పక్కన పడేస్తూ.

రోజూ లాగానే రాత్రి ఏడవుతుండగా మాధవ్ ఇంటికి చేరుకొన్నాడు.

తను రావటం గమనించినా గమనించనట్టే జయంతి తన పని తను చేసుకుపోసాగింది. అదే ఇదివరకైతే ఈ టైముకి వీధి గుమ్మంలో నిలబడి తనకోసం ఎదురుచూస్తూ ఉండేది. తమ పెళ్ళయిన నాటినుంచి ఇదే అలవాటు.

ఏదో కొత్తగా పెళ్ళయిన వాళ్ళకి ఇలాంటివి పరిపాటి. ఇంకా మన కేమిటి? మార్చుకోమన్నా మార్చుకోలేదు. అలాంటిది ఇప్పుడు తన ఉనికినే పట్టించుకోవడం మానేసింది.

బాధగా మూలిగింది మాధవ్ మనసు.

పిల్ల లిద్దరూ చదువుకొంటున్నారు.

"ఏపిపిఎల్ఇ యాపిల్, బిఒవై బాయ్" బుక్‌లోకి చూస్తూ సుపుత్రుడి అరుపుల్లాంటి చదువు.

వాటిని ఆర్నెల్ల నుంచి చదువుతున్నాడు వెధవ. రెండో పుస్తకం సగం చిరిగిపోయింది. కనీసం ఆ రెండు పదాలు కూడా వంటపట్టలేదు.

పాప మాత్రం నిశ్శబ్దంగా హోమ్‌వర్క్ రాసుకుపోతూంది.

చదువు మధ్యలో ఆగిపోతుందని. పిల్లలకోసం తెచ్చిన పళ్ళు బయటికి తీయకుండా అలాగే బాగ్‌లో ఉంచేశాడు.

తరువాత ఏవో పిల్లల మాటల మధ్యలో అంతా భోజనాలు ముగించారు. కాకపోతే ముందు పిల్లలు, తరువాత తను. చివర్లో భార్య. అలా

మూడు దఫాలుగా పూర్తయ్యాయి.

ఈ పిల్లలే లేకపోతే ఈ వది రోజుల నుంచి త నింట్లో నిశ్శబ్దమే రాజ్యం ఏలి ఉండేది అనుకొన్నాడు మాధవ్.

భార్య వంటిల్లు నర్దుకొని వచ్చేనరికి పిల్ల లిద్దరూ నిద్రలోకి జారుకొన్నారు.

వాళ్ళని వక్కకి నర్ది, తనూ వాళ్ళ వక్కనే నర్దుకు వడుకోబోతున్న భార్యతో "జయంతీ ! నీతో మాట్లాడాలి. కాసేవు ఇటు రా" అన్నాడు మాధవ్.

జయంతి లేవకుండానే ఏమిటన్నట్లు చూసింది.

"ప్లీజ్ ఒకసారి ఇటు రా." అర్థించాడు మాధవ్.

మౌనంగా లేచి వచ్చి, మాధవ్ మంచంమీద కూర్చుంది జయంతి.

వెంటనే మాధవ్ ఏమీ మాట్లాడలేకపోయాడు. ఓ నిముషం గడిచాక అన్నాడు.

"జయంతీ ! ఈ మధ్యన నీవు నాతో అదోలా ఉంటున్నావ్. కారణం తెలునుకోవచ్చా?"

"ఏమీ లేదు."

"ఏమీ లేదా? ఇదే నమాధానం వది రోజుల నుంచి చెవుతున్నావ్. కాని, ఈ రోజు ఈ నమాధానంతో ఊరుకోదల్చుకోలేదు. దయచేసి నీ మననులో ఉన్న దేమిటో చెప్పు."

"ఏమీ లేదు."

"ఏమీ లేదా? ఏమీ లేకపోతే పిల్లలు వడుకోగానే వచ్చి నా వక్కన వడుకొనేదానివి. అలాంటిది పిల్చినా నా దగ్గరకి రావటంలేదు, ఎందుకని?"

"ఏమీలేదు."

"ఏమీ లేదా? ఈ వది రోజుల నుంచి నేను నరిగ్గా అన్నం కూడా తినటంలేదు. గ్రహించే ఉంటావు. రోజూ తినేదాన్ని కన్నా ఒక ముద్ద తక్కువ తిన్నా కసిరి తినిపించేదానివి. అలాంటిది ఇవ్వుడు నగం అన్నం తిన్నా వట్టించుకోవటం మానేశావ్. ఎందుకని?"

"ఎందుకు వట్టించుకోవాలి?" హఠాత్తుగా వల్కింది జయంతి కంఠం. ఆమె కంఠం చాలా తీవ్రంగా ఉంది.

మాధవ్ బిత్తరపోయాడు.

"అవును. మీరు నన్ను వట్టించుకోనవ్వుడు మిమ్మల్ని నేను మాత్రం ఎందుకు వట్టించుకోవాలి?" నిలదీసినట్టు అడిగింది జయంతి.

"నిన్ను నేను వట్టించుకోలేదా?" ఆశ్చర్యపోయాడు మాధవ్.

"అవును."

"నరిగ్గా అర్థమయ్యేటట్టు చెప్పు జయంతీ. ప్లీజ్."

జయంతి మాట్లాడకుండా కోపంగా మొహం తిప్పుకొంది.

"నీవు ఇలా అంటీ ముట్టనట్టు ఉండటంతో ఈ వది రోజుల నుంచి నే నెంత క్షోభ అనుభవిస్తున్నానో మాటల్లో చెప్పలేను. విషయ మేమిటో త్వరగా చెప్పు జయంతీ." మాధవ్ కైతే చాలా టెన్షన్‌గా ఉంది.

"నా ప్రవర్తన నిజంగా మీకు క్షోభ కలిగించిందండీ?" భర్త మొహంలోకి నిశితంగా చూస్తూ అడిగింది జయంతి.

"నిజం జయంతీ. మన పిల్లలమీద ఒట్టు. ఇన్ని నంవత్సరాల కావురం తరువాత ను వ్వా ప్రశ్న వెయ్యటం నిజంగా నా దురదృష్టం."

# పుస్తకం

— మానేపల్లి సత్యనారాయణ

పుస్తకం
మండుతున్న మస్తిష్కంలా
ఉజ్జ్వల కాంతి పుంజంలా
తెరుచుకున్న హృదయంలా
ఎగిరే పావురంలా

తెగిన రెక్కలా
అద్దాల వెనక మృత శిశువులా
గాజు కన్నులా
మెరిసే పాములా

పుస్తకం
తియ్యని వరిమళంలా
మెత్తని జ్ఞావకంలా
విలువైన అనుభవంలా
తల్లి ప్రేమలా

రాతి గుట్టలా
మొయ్య లేని బరువులా
తియ్య లేని అద్దంలా
తల్ల కిందు వక్షిలా

పుస్తకం
నయాగరా జలపాతంలా
విద్యుత్తేజంలా
అయస్కాంత క్షేత్రంలా
సూవర్ సానిక్ విమానంలా

కోహినూరు వజ్రంలా
గోలకొండ ఖిల్లాలా
రోమన్ శిథిలంలా
ప్రాచీన నాణెంలా

అబ్బా
పుస్తకం

ఐస్ బెర్గ్‌లా
ఈజిప్షియన్ మమ్మీలా
రాబందు రెక్కలా
రాకాసి బల్లిలా

ఓహో
పుస్తకం

ఊపిరిలో ఊపిరిలా
అప్పుడే వుట్టిన శిశువులా
జీవిత చైతన్యంలా
మహోన్నత లక్ష్యంలా.

బాధావేశాలతో మాధవ్ కంఠం వణికింది.

"మరి నా గురించి కొద్దిగొకూడా వట్టించుకోకుండా అలా ఎందుకు వదిలేశారండీ?" అంటూ చటుక్కున భర్త ఒళ్ళో తల పెట్టుకొని ఏడ్వేయసాగింది జయంతి.

ఒక్కసారి ఆమె అంత గట్టిగా ఏడ్వేస్తుంటే మాధవ్‌కి ఏం చెయ్యాలో తోచలేదు. భార్యలోని ఆ బేలతనం క్షణం ముందు కూడా ఊహించలేదు అతను. ఈ వది రోజుల నుంచి తనకన్నా వందరెట్లు ఎక్కువగా బాధ వడుతూందన్న నత్యాన్ని మాత్రం గ్రహించా డా క్షణంలో. ఏదో 'వళ్ళ బిగువున అలా బింకంగా ఉంటూ వచ్చింది. కాసేవు భార్య తల నిమురుతూ ఉండిపోయాడు.

కాస్త నర్దుకొన్నాక ఆమెని లేపి కూర్చోబెడుతూ "నీ బాధ ఏమిటో ఇవ్వుడైనా చెప్పు జయంతీ" లాలనగా అడిగాడు మాధవ్.

"ఏమీ లేదు."

"మళ్ళీ ఏమీలేదా?"

"ఉంది. కాని, చెప్తే నవ్వకూడదు." పైటచెంగుతో కళ్ళు తుడుచుకొంటూ అంది జయంతి.

"నవ్వను. చెప్పు." మాధవ్‌లో అయితే అదేమిటో వెంటనే తెలునుకోవాలన్న ఆత్రం పెరిగిపోసాగింది.

"ఈ వది రోజుల నుంచి రోజూ సాయంత్రం వచ్చేటవ్వుడు ఏం కొని తెస్తున్నారు?"

"ఏం తెస్తున్నాను? పిల్లలకి స్వీట్సు, వళ్ళు. అంతేగా?"

"ఎందుకు తెస్తున్నారు?"

"ఎందుకేమిటి, నీ మొహం. జీతం పెరిగింది కాబట్టి." నవ్వాడు మాధవ్.

"అలాగే పిల్లలతో పాటు నేనూ ఒకదాన్ని ఇంట్లో ఉన్నానుగా? మరి, నా నంగతి ఎందుకు గుర్తుకి రాలేదు?"

వెంటనే నమాధానం చెవ్పలేకపోయాడు.

అతను ఆలోచనలో వడటం చూసి "ఏం చెప్తారు? జీతం పెరిగింది కాబట్టి పిల్లలకి వళ్ళు తినిపించటానికీ, వాళ్ళకి టానిక్కులు తాగించటానికీ, మీ అందరికి వండి పెట్టటానికీ నేను ఉన్నాను. అంతేకాని నాకూ కొన్ని నరదాలు, ముచ్చట్లు ఉన్నాయని ఎందుకు గుర్తుకు వస్తాయి?" జయంతికి మళ్ళీ కోవం, ఉక్రోషం రెండూ ముంచుకొచ్చేశాయి.

"ప్లీజ్ జయంతీ. అలా కోవం తెచ్చుకోకు. నిజమే. పిల్లలతో పాటు భార్యని కూడా నంతోషపెట్టాలన్న ఆలోచన నాకు రాలేదు. క్షమించు." నిజంగానే మాధవ్ సిగ్గువడ్డాడు.

"రోజూ సాయంత్రం మీరు ఇంటికి రా గానే పిల్లల పొట్లాలతో పాటు నా పొట్లాం కూడా ఉంటుందేమోనని ఆశగా వెతుక్కునేదాన్ని. ఉంటేగా?"

"ఏమి టా పొట్లాం జయంతీ?" ఆశ్చర్యంగా అడిగాడు మాధవ్.

"ఇంకా తెలునుకోకుండా ఏమిటాని అడుగుతున్నారా?"

"అవును. ఏమిటది జయంతీ?" మాధవ్ కైతే అదేదో పెద్ద మిస్టరీ లాగానే అనిపించింది.

"చెప్పానుగా నవ్వకూడదని. ఆ పొట్లాం మల్లెపూల పొట్లాం." కోవంగా అరిచింది జయంతి.

"మల్లెపూలా?" మాధవ్‌కి మతిపోయినంత

వనయింది.

"అవును. మల్లెపూలే. ఏం ఆశ్చర్యంగా ఉందా?"

"అవును. ఇంత చిన్న విషయమా?"

"ఇది మీకు చిన్న విషయంలా అనిపిస్తుందా? మన పెళ్ళయిన మొదటి రెండేళ్ళు ఇంట్లోకి అడుగు పెట్టనివ్వలేదు. వచ్చినా మళ్ళీ వెనక్కి పంపేదాన్ని. గుర్తుందా?"

"గుర్తుంది." సాలోచనగా అన్నాడు మాధవ్.

"అలాగే నా చిన్నతనంలో ఇంటికి వచ్చిన బంధువులు ఎవరు డబ్బు లిచ్చినా ఆ డబ్బు లయ్యేవరకూ మల్లెపూలు తప్పించి వేరేది కొనుక్కనే దాన్ని కానని కూడా చెప్పాను. గుర్తుండే ఉండవచ్చు."

"ఉంది."

"ఉంటే మరి, చిన్న విషయంగా ఎందుకు తీసిపారేశారు?" రోషంగా అడిగింది జయంతి.

"ఈమధ్య చాలాకాలంగా నన్ను తెమ్మని అడగటం, లేక నీ అంతట నీవు కొని పెట్టుకోవడం లాంటివి జరగలేదు." సమర్థించుకోబోయాడు మాధవ్.

"జరగలేదు, ఎందుకని? పావలా కొచ్చే పూలు రూపాయ పెట్టాల్సి వస్తూందని. దాదాపు మూడేళ్ళ నుంచి మనసుని కట్టిపారేసుకొన్నాను. సరదాకోసమన్నా ఎప్పుడన్నా కొని పెట్టుకోమని మనసు పీకుతున్నా కొనుక్కోలేకపోయాను. ఒకసారి పెట్టుకుంటే మళ్ళీ ఎక్కడ మొదటికి వచ్చేస్తానేమోనని భయం కొద్దీ." దుఃఖంతో జయంతి గొంతుకు పూడుకుపోయింది.

మాధవ్‌కి మనస్సంతా కెలికేసినట్టుగా ఉంది. ఇది అతను ఊహించని సంగతి.

"రూపాయ పెట్టి పూలు కొని పెట్టుకొనేబదులు, ఆ రూపాయతో ఏదో కూర కొనుక్కొంటే ఓ పూట గడిచిపోతుం దనుకొనే సంసారాలు మనవి. బలవంతంగా ఇష్టాన్ని అయిష్టంగా మార్చుకొన్నాను. దీని గురించి మీరు ఎప్పుడూ అడగలేదు. నేను చెప్పలేదు" అంది జయంతి నీళ్ళు నిండిన కళ్ళతో.

నిజమే. సంసార బరువు బాధ్యతల్లో భార్య కోరికల మాట అటుంచి కనీసం ఆమెకి ప్రియాతిప్రియమైన అతి చిన్న కోర్కెని కూడా విస్మరించాడు. దుర్మార్గుడు తను.

మాధవ్ మనసు బాధపడింది.

"జీతం పెరిగింది కాబట్టి నా ఇష్టాన్ని మీరు పునరుద్ధరిస్తారని మొదటి నాల్గయిదు రోజులు ఎంతో ఆశతో ఎదురుచూశాను. కాని, మీ రా సంగతే పూర్తిగా మరిచిపోయారు." మొహం తిప్పుకొని కళ్ళు తుడుచుకుంది జయంతి.

"ఐ యామ్ సారీ జయంతీ. నిజమే తప్పు చేశాను. ఇకముందు నీ మనసుకి ఎలాంటి కష్టం కలగకుండా చూసుకొంటాను. నన్ను నమ్ము." మనస్ఫూర్తిగా అన్నాడు మాధవ్ భార్యని దగ్గరికి తీసుకొంటూ.

"ఇక ముందేమిటండీ ! ఇప్పటివరకూ కూడా నా కే కష్టం కలిగించలేదు మీరు. ఏదో నన్ను విస్మరించారనే కోపంకొద్దీ నేను బాధపడి, మిమ్మల్ని బాధపెట్టి ఉంటాను, క్షమించండి" అంది జయంతి భర్త గుండెమీద తల పెట్టుకుంటూ.

ఆ తరువాత మాధవ్ భార్యకి మల్లెపూలు తేవడం ఏ రోజూ మరిచిపోలేదు.

అలా పది రోజులు గడిచాక ఓ రోజు సాయంత్రం...

"మీ కేమైనా బుర్ర ఉందా? ఉంటే మాత్రం, ఇలా పూలకోసం రోజూ రూపాయి ఖర్చు చెయ్యరు. ఈ రూపాయి లేదనే మొన్నటివరకూ ఓ పూట కూరతో రెండో పూటకూడ సర్దుకొనేవాళ్ళం. ఏదో బుద్ధి గడ్డి తిని అడిగానే అనుకోండి. ఇలా రోజూ తేవటమేనా? మీ కంతగా ముచ్చటైతే ఏ నెలకో, రెణ్ణెల్లకో తీసుకురండి. అంతేకాని ఇలా రోజూ తెచ్చి డబ్బు దండుగ చెయ్యకండి. పిల్లలు పెద్దవాళ్ళు అవుతున్నారు. ముందు ముందు చాలా ఖర్చు లుంటాయి..." అంటూ ఓ క్షణం ఆగి, మళ్ళీ వెంటనే అంది, "మొన్నటికి మొన్న మన పక్కింటి పార్వతి 'ఏమండీ వదినగారూ, అన్నయ్యగార్కి ఇన్నేళ్ళ తరువాత మళ్ళీ మల్లెపూల మీద మోజు పుట్టిందా, ఏమిటి? ఏ రోజూ మరిచిపోవడంలేదు' అంటే ప్రాణం చచ్చిపోయింది. అయినా ఒకళ్ళు అనేది ఏమిటండీ? మీకు మాత్రం బుద్ధి ఉండక్కర్లా? మనం ఏమైనా నిన్న మొన్న పెళ్ళయిన వాళ్ళం అనుకొంటున్నారా?"

మాధవ్ నోట మాట రాక అలా భార్య మొహం కేసి చూస్తూండిపోయాడు.


మీరు 1963కు ముందు పుట్టినట్టయితే ఈ ప్రకటన పూర్తిగా చదవండి

25 సంవత్సరాల వయసు దాటిన ప్రతి 10 మందిలో 9 మందికి జుట్టు రాలిపోతుంది... కాని వారికి ఆ సంగతి తెలియకపోవచ్చు.



ఆ 9 మందిలో వీరారు ఒకరా ? నేడే ఈ పరీక్ష చేసి చూడండి.


ఒక దువ్వెన తీసుకుని మీ జుట్టుని వేగంగా దువ్వండి. దువ్వెనలోకి ఏదైనా జుట్టు వచ్చినట్టయితే మీ జుట్టు రాలిపోతున్నదన్నమాట.

పూ్యర్ సిల్వ్‌క్రిన్ దీనికి పరిష్కారం

మీ జుట్టుకి ప్రకృతిసిద్ధమైన పోషక పదార్థాలు అతి కీలకమైన అమినో-యాసిడ్లు: వీటి లోపం వల్లనే జుట్టు పల్చబడుతుంది. ఈ లోపాన్ని సరి చేసేందుకు వైజ్ఞానిక పద్ధతిలో పరిశోధింపబడిన సూత్రాన్ని ఒక్క పూ్యర్ సిల్వ్‌క్రిన్ మాత్రమే కలిగి ఉంది. ఇది ఏ విధంగా అంటే:

1. పూ్యర్ సిల్వ్‌క్రిన్ మీ జుట్టుకు ప్రకృతి సిద్ధమైన పోషక పదార్థాలైన 17 కీలక అమినో యాసిడ్‌ల అపూర్వ సమ్మేళనం

2. రేడియో ట్రేసింగ్‌ని ఉపయోగించి ఒక ప్రపంచ ప్రఖ్యాత ప్రక్రియ, పూ్యర్ సిల్వ్‌క్రిన్ జుట్టు మొదళ్ళను త్వరితంగా చేరుకుని జుట్టుకి లోపించిన సహజ పోషక పదార్థాలను తిరిగి సమకూర్చి, జుట్టుని తిరిగి ఆరోగ్య వంతంగా చేస్తుందని రుజువు పరుస్తోంది.



ఉత్తమ ఫలితాలు లభించేందుకు, మీ జుట్టు ఒత్తుగా తిరిగి మామూలు స్థితికి చేరుకునే వరకు పూ్యర్ సిల్వ్‌క్రిన్‌ని రోజుకి రెండు సార్లు మీ తలకు మర్దన చేయండి.

ఇప్పుడే చర్య తీసుకోండి! పూ్యర్ సిల్వ్‌క్రిన్‌ని ఈ రోజే వాడి చూడండి!




పూ్యర్ సిల్వ్‌క్రిన్

OBM-1044/Tel